తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
11 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,నవంబర్ 10(జనంసాక్షి) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి. వనజాలి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎం.డి.షజానా భేగం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ధర్మారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కె. మల్లయ్య సర్వే నెంబర్ 723 లోని ఎకరం 39 గుంటల భూమి భూ భారతి ఆన్ లైన్ నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మదన వెంకట రమణమ్మ తన భర్త మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, తనకు ఇప్పటివరకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని, వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన శంకరయ్య తన కుమారులు తనను పోషించడం లేదని , తనను ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో ధర్మారం కు రాస్తూ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అందె శ్రీ మృతి తెలంగాణ సాహిత్య రంగానికి తీరని లోటు

**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**




**మంథని, (జనంసాక్షి) :** ప్రముఖ తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక ఆత్మకు తీరని లోటు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆయన మాటలు ప్రజల ఆశలు, పోరాటాలు , గర్వానికి అద్దం పట్టాయన్నారు. ఆయన తన కలం ద్వారా తెలంగాణకు స్వరాన్ని ఇచ్చారు.. తన కలం లేని పాట ద్వారా దానికి గుర్తింపును ఇచ్చారన్నారు. “జయ జయహే తెలంగాణ” స్ఫూర్తి రాష్ట్ర కల, విధిని విశ్వసించే ప్రతి హృదయంలో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. తెలంగాణ కవిత్వం, ధైర్యం, ఆత్మగౌరవాన్ని పీల్చుకున్నంత కాలం అందెశ్రీ వారసత్వం సజీవంగా ఉంటుందన్నారు. ఆయన కుటుంబానికి, ఆయనను ప్రేమించిన వారందరికీ మంత్రి శ్రీధర్ బాబు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చర్యలు తీసుకోవాలి

**పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

**వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత**



**జగిత్యాల బ్యూరో కామారెడ్డి జిల్లా(నవంబర్ 10) జనంసాక్షి :** 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు

మిగతా 2లో

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు

**పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పెద్దపల్లి, నవంబర్ 10(జనంసాక్షి) :** 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని,దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు.తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్దేశ తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్ళే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,ఓ. నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 3 లక్షల 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంతో జిల్లాలో 394 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే 20 రోజులలో 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీమాల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ఫార్మర్ చోరీ.. రైతన్న జరభద్రం

**పెద్ద కొడప్గల్ నవంబర్ 10 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో 2 ట్రాన్స్ఫార్మర్లు, శివాపూర్ గ్రామ శివారులో ఒక ట్రాన్స్ఫార్మర్ చోరీకి గురైనట్లు ఎస్సై అరుణ్ కుమార్ సోమవారం తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ నుంచి ఆయిల్, వైర్లు చోరీ చేసినట్లు తెలిపారు. రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ట్రాన్స్ఫార్మర్ లను నిత్యం పరిశీలిస్తూ ఉండాలని, అపరిచిత వ్యక్తులు గ్రామ శివారులో సంచరిస్తూ కనిపిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు.

# పాడి గేదెలు మృతి

**ముస్తాబాద్ నవంబరు 10 (జనంసాక్షి)**



ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన పాడి రైతు పెంటం సత్తయ్యకు చెందిన రెండు పాడి గేదెలు అనారోగ్యంతో మృతిచెందాయి దీంతో అతనికి తీరని నష్టం వాటిల్లింది వాటి విలువ సుమారు రెండు లక్షల యాభై వేల రూపాయలు ఉంటుందని మా జీవనా ధారం పాడి పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్నా మని సత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని పేర్కొన్నారు ఇలాంటి పరిస్థితుల్లో పాడి రైతుకు తక్షణ ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి,నష్టం వివరాలను పరిశీలించి తగిన పరిహారం ప్రకటించాలని తోట ధర్మేందర్ తెలిపారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



**జగిత్యాల బ్యూరో జనంసాక్షి (నవంబర్10)**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్య లను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన సూపర్డెంట్..

**ముత్తారం నవంబర్ 10(జనంసాక్షి)**

ముత్తారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సూపర్డెంట్ గా ఎండి సాదిక్ పాషా సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు.మండలంలోని అధికారులు,ప్రజాప్రతినిధులు నాయకులు సహకరించాలని అన్నారు.



# పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తు న్నామని మంత్రి పేర్కొన్నారు. పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. ఎస్. లతధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు.తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సి ఎస్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ జితేంద్ర ప్రసాద్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్, ఆర్. టి. ఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పిఎసిఎస్ చైర్మన్ శపథం రెడ్డి

**పిట్లం నవంబర్ 10 (జనంసాక్షి)**

పిట్లం మండల కేంద్రంలోని చిల్లరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పిఎసిఎస్ చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి, రైతులతో మాట్లాడుతూ ఎకరానికి 25 క్వింటాళ్లు మరియు పట్టాదారు ఆన్లైన్ నందు ఉండి వేలిముద్రల ద్వారా మక్కలు కొనుగోలు చేయబడుతుంది దీనిని రైతులు గమనించగలరు అని తెలిపారు. కనీస మద్దతు ధర అందించేందుకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 14 శాతానికి కన్నా తక్కువ తేమ ఉండేలా మక్కలను ఆరబెట్టి శుభ్రపరచుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సంతోష్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధికి సహకరించాలి: ఎంపీడీవో

**పెద్ద కొడప్గల్ నవంబర్ 10 (జనంసాక్షి):**

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పెద్ద కొడప్గల్ నూతన ఎంపీడీవో బీ.ఆర్. అభినవ్ చందర్ సూచించారు. సోమవారం ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మీకాంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షుడు జయ బలరాం, తదితరులు ఉన్నారు.

## పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చర్యలు తీసుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి):**వచ్చే మూడు నాలుగు వారాలు అప్రమత్తంగా ఉండి ధాన్యం, పత్తి, సోయా, పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సెక్రటేరియట్ హైదరాబాద్ నుండి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల,సహకార,సంబంధిత అధికారుల తో ధాన్యం,కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు,వచ్చే మూడు నాలుగు వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు,పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు,వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని వరిధాన్యం కొనుగోలు లో రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 187 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 233, ఐకెపి ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతి తీరు పై ఆరా తీసి గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ,జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ పిడి సురేందర్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్, డి సి ఓ రామ్మోహన్, డిఎం జ్యోతి, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..!

**మంథని, (జనంసాక్షి) :**
రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్వర్యంలో మంథని మండలం కన్నాల, ఖానాపూర్, గోపాల్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, గుంజపడుగు, నాగారం, గద్దలపల్లి, బిట్టుపల్లి, చిన్న ఓదాల, విలోచవరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వరి ధాన్యాన్ని ఆర బెట్టు కోవడానికి మంథని ఏఎంసిలో రైతుల సౌకర్యార్థం రూ.28లక్షల వ్యయం తో 2 ప్యాడి డ్రై మిషన్స్ అందుబాటులోకి తీసుకువచ్చామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా యంత్రాగాన్ని ఆదేశించారని అన్నారు. దేశం లో, రాష్ట్రంలో గొప్ప నాయకులలో మంత్రి శ్రీధర్ బాబు ఒకరని అన్నారు. శ్రీదర్ బాబు డిల్లిలో ఉన్నా, హైదారాబాద్ లో ఉన్నా మంథని ప్రాంత రైతులు,



ప్రజల అవసరాలను తీర్చడంలో ముందున్నారని, ఏ గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆ గ్రామం లో జరుగుతుందని అన్నారు. వేర్వేరు గా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాబు, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లు ఊధరి శంకర్, మాజీ ఎంపిపి కొండ శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, నాయకులు బూడిద శంకర్, బూడిద మల్లేష్, ఊధరి శంకర్, చంద్రు రాజమల్లు, నాగుల రాజయ్య, సేమంతుల ఓదెలు, దొరగొర్ల శ్రీనివాస్, ఆరెల్లి కిరణ్ గౌడ్,సాదుల శ్రీకాంత్, ఇందారపు అనిల్, సదయ్య, బొల్లి శంకర్ ఉదరి లచ్చున్న, అక్కపాక సది, ఎరుకల ప్రవీణ్, పెంటరి రాజు, పొయిల రాజయ్య, బాస అశోక్, ముస్కుల రమేష్ రెడ్డి, గుడిసె గట్టయ్య, పుల్లె రవి, పెరటి పాపిరెడ్డి, పొయిల శేఖర్, గుడిసె రాజయ్య, మద్దెల చంటయ్య, కోరవేన రవి, రొద్ద రాజేశ్వర్ రావు, రాగం శ్రీనివాస్, కోరవేన మధుకర్, సుంకరి మల్లికార్జున్, మోతుకు బాపు, సంతోష్, గేల్లు మల్లేష్, దాసరి రాములు, కొప్పుల రాజయ్య, లట్ట మహేష్, వైనాల కిరణ్, పుట్ట సుధాకర్, కనగంటి ఓదెలు,శంకరయ్య, పోగుల మహేందర్, కాంగ్రెస్ నాయకులూ, కార్యకర్తలు, రైతులు, హమలిలు, తదితరులు పాల్గొన్నారు.




## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా సాయి కుమార్

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా జూలపల్లి గ్రామానికి చెందిన పోలుదాసరి సాయికుమార్ ను నియమించినట్లు ఆ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ తెలిపారు. ఈ మేరకు కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. నూతన మండల అధ్యక్షులుగా నియమితులైన సాయి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలంలో బీసీ సంక్షేమ సంఘం అభ్యున్నతి కోసం పాటుపడుతానని వెల్లడించారు. తన పై ఎంతో నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా నియమించినందుకు, తనకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయి కుమార్ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా నియామకం పట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## కొలతల ప్రకారంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టాలి ఎంపీఓ నాగరాజ్



**పిట్లం నవంబర్ 10 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను మండల కేంద్రంలోని లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలు, కొలతల ప్రకారంగా నిబంధనల మేరకు నిర్మించుకోవాలని ఎంపీఓ నాగరాజ్ అన్నారు. పిట్లం మండల కేంద్రంలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వం తెలిపిన కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బిల్లులు చెల్లించేలా కృషి చేస్తారని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలలో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బాల్ రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మండ్లు,మోయిన్, మరియు జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాస్టర్స్ కమిటీ మండల అధ్యక్షుడిగా రెవరెండ్ ఫాధర్ రాజు ఎన్నిక..

○ ఉపాధ్యక్షుడిగా ఇస్సాకు, కార్యదర్శిగా విజయ్ కుమార్..

○ ప్రధాన కార్యదర్శిగా ఆదిత్య, కోశాధికారిగా ఆశీర్వాదం..

**చిగురుమామిడి నవంబర్10(జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పాస్టర్ కమిటీ మండల సమావేశంను సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో పాత కమిటీని రద్దు చేసి,నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఎన్నుకోబడిన నూతన కమిటీ అధ్యక్షులుగా రెవరెండ్ ఫాధర్ కే రాజు,వైస్ ప్రెసిడెంట్ గా బి ఇస్సాకు,కార్యదర్శి గా ఎస్ విజయ్ కుమార్,జనరల్ సెక్రటరీ గా ఏ ఆదిత్య,ట్రెజరర్ గా ఆశీర్వాదం,గౌరవ అధ్యక్షులుగా శాంసన్ రాజు,గౌరవ సలహాదారులు గా ప్రభుదాస్ లను ఎన్ను కున్నట్లు చెప్పారు.ఎన్నికైన నూతన కమిటీకి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ,సంఘం అభివృద్ధికి నిరంతర కృషి చేయాలని తెలిపారు.పాస్టర్ ప్రభుదాస్ సంఘం సభ్యులకు ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కలిసికట్టుగా పరిష్కరించుకుందామని తెలిపారు. ఈ సమావేశంలో శాంసన్ రాజు,ప్రభుదాస్,ప్రభు కుమార్, ఇస్సాకు, ఆశీర్వాదం,రాజు, పౌలు,విజయ్ కుమార్, జీవరత్నం, ఆదిత్య.తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ శాసనసభ్యులు విద్యాసాగర్ రావు పుట్టినరోజు సంబరాలు

**కథలాపూర్ నవంబర్ 10 (జనంసాక్షి)**
జగిత్యాల జిల్లాకథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజు జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పుట్టినరోజు సందర్భంగా కథలాపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కథలాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వర్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్, మాజీ ఎంపీటీసీ మామిడి పెల్లి రవి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సబ్బని గంగు,రాయికంటి శేఖర్, నల్ల గంగారెడ్డి, బత్తుల నరేష్, రిక్కల సంజీవ్ రెడ్డి, మామిడి పెల్లి రాకేష్, లడ్డ రమేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో అధికారుల నిర్లక్ష్యం

**- భక్తులకు తీవ్ర ఇబ్బందులు - పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**

**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులకు అందించాల్సిన మొక్కులు, సేవలు, దర్శనాల విషయంలో దేవస్థానం అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబి స్తున్నారని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ అన్నారు. సోమవారం స్థానిక పద్మశాలీ సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులు ముందు గానే మొక్కులు పెట్టుకుని వస్తున్నా, టికెట్లు సరిపోవడం లేదని, జాగాలు అందుబాటులో లేవని చెప్పి భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇది రాజన్న భక్తుల మనోభావాలను లెక్కచేయకపోవడమని మండిపడ్డారు.ఇటీవల పత్రికల్లో, న్యూస్ ఛానెళ్లలో వచ్చిన కథనాలపై ఆలయ ఈఓ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.దేవాలయ ప్రతిష్టను కాపాడాల్సిన అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని,భక్తుల్లో అయోమయం పెరుగుతుందని ప్రశ్నించారు.ముఖ్యంగా కార్తీకమాసం సందర్భంగా కల్యాణ మొక్కులు, కోడె మొక్కులు, లింగార్చన మొక్కులు పెట్టుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో



వస్తారని గుర్తుచేశారు. వారికి సరిపడా వసతులు, టికెట్ల వ్యవస్థ, క్రమబద్ధమైన దర్శనాల ఏర్పాట్లు దేవస్థానం తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు.అభివృద్ధికి మేము అడ్డంకి కాదు. కానీ అభివృద్ధి పేరుతో భక్తులకు ఇబ్బందులు కలగకూడదు అన్నారు.దేవస్థానం తీసుకున్న నిర్ణయాలపై అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాలని శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్, వివేక్ రెడ్డి, నామాల శేఖర్, రేగుల శ్రీకాంత్, అన్నం నరసయ్య, డాక్టర్ ఇల్లందుల వెంకన్న, సగ్గు రాహుల్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, బిల్లా కృష్ణ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

○ చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ల్లో లిమన ఊరు-మన బాధ్యతలి గోడపత్రికల ఆవిష్కరణ..

○ ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన,ఆడించిన చట్టరీత్య నేరం.. ○తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్..



**చిగురుమామిడి నవంబర్ 10(జనంసాక్షి):** మత్తు పదార్థాలు,ఆన్లైన్ బెట్టింగ్ ల నిర్మూలన ప్రజలందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ల్లో తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్,ఎస్సై రేణికుంట సాయికృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితోపాటు ప్రజలతో కలిసి గంజాయి, మత్తు పదార్థాలు నిర్మూలించడంలో మన ఊరు మన బాధ్యత అనే గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సీఐ సదన్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను నిర్ణయించే యువత మత్తు పదార్థాల బారినపడకుండా ఉండేందుకు సరఫరాదారులు, ఉత్పత్తిదారులపై ఉక్కుపాదం మోపే దిశగా ముందుకు వెళు_న్నమన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించిన అమ్మిన,రవాణా చేసిన, సాగు చేసిన,ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన, ఇతరులతో ఆడించిన తమ దృష్టికి తీసుకురావాలని,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలం లోని ఆయా గ్రామాలకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ లను కేటాయించామని గ్రామంలో జరిగే కదలికలపై వారికి తగు సమాచారం అందిస్తూ సామాజిక బాధ్యతను నెరవేర్చాలన్నారు.మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతను సీఐ కోరారు.యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉందని,మత్తు పదార్థాలు,ఆన్లైన్ బెట్టింగ్ తో కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని పోలీస్ సిబ్బందికి సీఐ సూచించారు. మత్తు పదార్థాలకు లోన్ కాకుండా ఎప్పటికప్పుడు పాఠశాల విద్యార్థులకు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. మత్తు పదార్థాలు సేవించిన వారిని వారి యూరిన్ ను టెస్ట్ చేసి నిమిషాల్లో పట్టుకుంటామని, ఎవరు తప్పించుకోలేరని సిఐ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతి,పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# అమ్మాయి పెళ్లికి ఆర్థిక సాయం

**పిట్లం నవంబర్ 10(జనంసాక్షి)**

పిట్లం మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామం లోని హరిజనవాడ లో తల్లితండ్రులు లేని పేదింటి అమ్మాయి బక్క శిరీష వివాహ ఖర్చుల నిమిత్తం కొరకు 17 వేల రూపాయలు నగదు మరియు వంటింటి సామాగ్రి అందజేయడం జరిగింది. అయితే పెళ్లి ఖర్చులకు చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితిలో బెంగ పెట్టుకున్న అమ్మాయి దినస్థితి తెలుసుకొని బక్క శిరీష కు సోమవారం ఆర్థిక సాయం మరియు వంటింటి సామాగ్రి అందించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారాయణ, రీజియన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, డిస్టిక్ చైర్మన్ కిషన్, కార్యదర్శి బాలు, కోశాధికారి మారుతి రెడ్డి మరియు ఏఎన్ఎం సుశీల తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి..

**ముత్తారం నవంబర్ 10(జనంసాక్షి)**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాసార్ల గడ్డ వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై చంద్రమౌళి, కానిస్టేబుల్ అశోక్ సిబ్బంది గోపాల్, వెంకటేశ్వర్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ విలేఖరి జిల్లా స్థాయి అధికారికి సన్మానం


**ఆర్మూర్, నవంబర్ 10 (జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు ఖాందేష్ సుదర్శన్ సుదర్శన్ ప్రధాన కార్యదర్శి అల్జాపూర్ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రస్థాయి ఉత్తమ విలేకరి సాత్ పుతె శ్రీనివాస్, ప్రాంతీయ సైనిక సంక్షేమ జిల్లా అధికారి దొండి రవీందర్ కు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ కు చెందిన శ్రీనివాస్ రెండుసార్లు రాష్ట్రస్థాయి ఉత్తమ విలేకరిగా ఎంపికైనందుకు అభినందించారు. సైనిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిగా నియామకమైన రవీందర్ జిల్లా స్థాయి అధికారిగా బాధ్యతలు స్వీకరించినందున హర్షం వ్యక్తం చేశారు. క్షత్రియ సమాజ్ కు చెందిన ఇద్దరు తమ తమ వృత్తిలో సమర్థవంతంగా పనిచేసే పేరు సంపాదించారన్నారు. రాబోయే రోజులలో మరింత పేరు ప్రత్యర్థులు సంపాదించాలని ఆకాంక్షించారు. క్షేత్ర సమాజ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాత్ పుతె శ్రీనివాస్, సభ్యులు కాందేశ్ గంగామోహన్, బొబిడే గంగామోహన్, గుజరాతి రాందాస్, గటడి రమేష్, గుజరాతి ప్రకాష్, బారడ్ శశి నారాయణ, కాందేశ్ సురేష్, గుజరాతి రూపేష్, బచ్చే వాల్ వేణు, దమాంకర్ జగన్ మోహన్, గటడి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పంపులో కల్తీ డీజిల్ విక్రయాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనం సాక్షి)** జిల్లాలోని రాజంపేట మండల కేంద్రంలో గల ఇండియన్ పెట్రోల్ బంక్ లో కల్తీ డీజిల్ విక్రయిస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి మండలంలోని లింగాయపల్లి గ్రామానికి చెందిన ఓ ఆటో యజమాని రాజంపేట మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ లో ఆదివారం రాత్రి ఆటోలో డీజిల్ పోసుకున్నారు. కాసేపటికి ఆటో మొరయించడంతో డిజిల్ లో పొరపాటు జరిగిందని గ్రహించి పెట్రోల్ పంపు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఏదైనా ఉంటే ఉదయం తమ యాజమానికి వస్తారని అప్పుడు అడగాలని సిబ్బంది తెలిపారు. సోమవారం ఉదయం ఆటో యజమానితో పాటు పలు ట్రాక్టర్ల యజమానులు పంపు వద్దకు చేరుకొని పంపు యజమాని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ డీజిల్ అమ్మడం వల్ల తమ ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ఇంజన్లు దెబ్బతింటాయని వాహనదారులు ఆందోళన చేశారు. రెండు మూడుసార్లు బాటిల్ ద్వారా డీజిల్ తనిఖీ చేసిన అదే తీరు రావడంతో వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి నుండి ఆటో మెకానిక్ తీసుకువచ్చి తనిఖీ చేయగా కల్తీ డీజిల్ వల్లనే ఆటో మొరాయిస్తుందని తెలపడంతో సదరు యజమాని ఆటోకు రిపేరుకు సంబంధించిన డబ్బులు తానే భరిస్తానని ఒప్పుకోవడంతో వివాదం సద్దుమణిగింది.

# పేకాట స్థావరం పై దాడి.. ఆరుగురు జూదరుల అరెస్ట్



**ఆర్మూర్, నవంబర్ 10 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి శివారులో ఆర్డర్ మెస్ లో పేకాట నిర్వహిస్తున్న స్థావరం పై పోలీసులు దాడి చేశారు.ఈ దాడిలో ఆరుగురిని అరెస్టు చేసి,వారి వద్ద నుండి రూ. 14,460,నాలుగు సెల్ ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.జమీర్ ఆర్డర్ మెస్ లో పేకాట ఆడిస్తుండగా మహమ్మద్ సమీ,షేక్ అహ్మద్,మహమ్మద్ సోహెల్,పెర్కిట్ గ్రామం అబ్దుల్ ముజీబ్,జిరాయత్ నగర్ మహమ్మద్ జావిద్ అలీ ఆకస్మిక దాడిలో పోలీసులకు పట్టుబడ్డారు. పట్టుబడ్డ వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసామని సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సాయికి ఘన సన్మానం

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం



**వేములవాడ, నవంబర్ 10 (జనం సాక్షి):** యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం కుమారుడు వంగపల్లి మనీ సాయి వర్మ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుడిసె సదానందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సాయి వర్మ 2019-2023 సంవత్సరములో సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్న సమయంలో స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తరపున సమాజ సేవ చేసినందుకు తెలంగాణ రాష్ట్రం తరఫున అవార్డు తీసుకోవడం ఆనందనీయమని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి,ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ ,విద్యాసాగర్ రావు ,జనార్ధన్ ,సుధాకర్ రెడ్డి ,అనిల్ కుమార్ ,నర్సింగరావు ,గంగరాజు ,గొంటి శంకర్ ,నరాల శ్రీనివాస్, అంజయ్య, మహేందర్ ,మనోహర్ ,శ్రీనివాస్ ,రాజశేఖర్ ,పార్లపెల్లి అంజయ్య ,అభిలాష్ ,పాలొగొన్నారు.

# పోచంపల్లి మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు' పరీక్ష ప్యాడ్లు పంపిణీ

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్

**కరీంనగర్, నవంబర్ 10 (జనంసాక్షి) :**
సోమవారం రోజు హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మానకొండూరు మండలం పోచంపల్లి మోడల్ స్కూల్లో చదువుతున్న 86 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ప్రిన్సిపాల్ యు. పద్మశ్రీ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... తల్లి పేరు నా ట్రస్ట్ ఏర్పాటు చేసి సొంత డబ్బులతో ప్రభుత్వ సెక్టార్లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం అభినందనీయమని, విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ... 2011 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్లు అందిస్తున్నారని, ప్రభుత్వ సెక్టార్ లో చదివే పదవ తరగతి విద్యార్థులకు గణితము, సైన్స్ లలో టాలెంట్ టెస్ట్ లు నిర్వహించి



బహుమతులు ఇస్తున్నారని, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ఇస్తున్నారని, ఈ సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే పదవ తరగతి విద్యార్థులకు పదివేల పరీక్ష ప్యాడులను ఇస్తున్నట్లు తెలిపారు. అధ్యాపక బృందము మాట్లాడుతూ... మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు చేస్తున్నటువంటి సేవలు అమూల్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందము, పి.దామోదర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రం లోని ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి)**
ప్రతీ నెల తనిఖీలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ సమీపం లో ఈవియం గోదాం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేసి సిసి కెమెరాలను పరిశీలించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# హిందు వాహిని తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ గా చల్లా బాల్ రెడ్డి యామకం

**ముస్తాబాద్ నవంబర్ 10( జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం, బందనకల్ గ్రామానికి చెందిన చల్లా బాల్ రెడ్డి నియామకమయ్యారు.ఈ మేరకు హైదరాబాదులో జరిగిన రాష్ట్ర సమావేశాలలోహిందు వాహిని రాష్ట్ర సంయోజక్ ఉప్పల రాజు బాధ్యతలు అప్పచెప్పారు.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పచెప్పిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.హిందూ సమాజం జాగృతికి తన వంతు కృషి చేస్తానన్నారు.సంఘటనా మంత్రి ముడుపు యాదిరెడ్డి,సహ సంయోజక్ బత్తుల శివాజీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మార్క్ ఫెడ్ డీఎం గా శశిధర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి)**
వ్యవసాయ శాఖలో ఏ డి ఏ గా పనిచేస్తూ డిప్యూటేశన్ పై కామారెడ్డి జిల్లా లో డిఎం మార్క్ఫెడ్ గా శశిధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు.

# సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి

## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో జనం సాక్షి (నవంబర్ 10 )**
స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించేందుకు ఐఎంఏ హాలులో శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్, ఆపి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అండగా నిలిచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 ఏళ్ల క్రితమే గుజరాత్ నుంచి ప్రత్యేక బృందాన్ని జగిత్యాలకు తీసుకువచ్చి సుమారు 250 మంది దివ్యాంగులకు నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయలు వెచ్చించి 55 ట్రై సైకిల్లు, క్యాలిపర్స్, జైపూర్ ఫుట్స్, ఆర్టిఫిషియల్ హాండ్స్ అందించడం జరిగిందన్నారు ఎంతోమంది మాజీ మంత్రులు సైతం పాల్గొని కార్యక్రమాలను చూసి అభినందించారన్నారు. ప్రభుత్వ సహకారంతో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఈరోజు ఐఎంఏ ఆధ్వర్యంలో దివ్యాంగులకు జైపూర్ ఫుట్స్ అందించేందుకు కొలతలు తీసుకుని కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాల్లో జగిత్యాల ఐఎంఏ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు అందుకోవడం హర్షనీయమన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ సంస్థల్లో నేను ఇప్పటికీ సభ్యుడిగా కొనసాగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా ప్రజాసేవలో ఉన్న నాకు ఎంత సంతృప్తిగా ఉందో, సేవా కార్యక్రమాల్లో మేటిగా నిలుస్తున్న సంస్థల్లో సభ్యుడిగా ఉండటం అంతే సంతృప్తినిస్తోందన్నారు. 34 ఏళ్ల క్రితం మెట్పల్లి రోటరీ అధ్యక్షుడిగా తాను ప్రజలకు సేవలందించానని గుర్తు చేశారు. రోటరీ స్వచ్ఛంద



సంస్థ అనేది అత్యంత ధనిక దేశంలో పేదవాళ్లకు సాయం చేసేందుకు పురుడు పోసుకుందని, అత్యంత పేదవాళ్లు ఉన్న భారతదేశంలో ఇలాంటి సంస్థలు ఇంకా రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గత కొన్నేళ్లుగా దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రోటరీకి నిధులు ఎక్కడి నుంచో రావని, తామే సమకూర్చుకుంటూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలు అందించేందుకు ఈరోజు కొలతలు తీసుకోవడం జరుగుతోందని, త్వరలోనే వీరందరికీ కృత్రిమ పరికరాలు తయారు చేయించి అమర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఐఎంఏ ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, నిజామాబాద్ జగిత్యాల రోటరీ క్లబ్ సభ్యులు శ్యామ్ అగర్వాల్, మంచాల కృష్ణ,చారి, కొత్త ప్రతాప్, రాజు, ఐఎంఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ హేమంత్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుధీర్, మునిసిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, జగిత్యాల క్లబ్ కార్యదర్శి ముస్కు రామ్ గోపాల్ రెడ్డి, సిఐ కరుణాకర్, నాయకులు అనిల్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ అమర్ రహే అంటే నాకు బాధేస్తుంది నాగెల్ల దేవానంద్

**ముస్తాబాద్ నవంబర్ 10 (జనంసాక్షి)**
జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం మూగ బోయింది. ఎవరెస్ట్ శిఖరం లాంటి మనిషి నేలకొరిగాడు. పరిచయం అంత ఎక్కువ లేకపోయినా గతంలో ఆయన గురించి విన్నా. నేను ఆయన ఒకే వేదిక పంచుకున్న తరువాత తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆయన తపించిన విధానం నన్ను చాలా ఆలోచనలో పడేసింది. అరే ఈ సారు పెద్ద సిపాయే ఉన్నడు గధా. అంటూ నా గురించి మౌనశ్రీ మల్లిక్ తో ఆయన మాట్లాడిన ఆ సరధా మాటలుగుర్తుస్తే చాలాబాదనిపిస్తుంది.
రవీంద్రభారతీ హైదరాబాద్ లో అందెశ్రీ ,సుద్దాల అశోక్ తేజ, దాస్యం సేనాదిపతి ,బైస దేవదాసు,మౌన శ్రీ మల్లిక్ నేనూ. ఒకే వేదిక మీద చలన కాంక్ష" పుస్తక ఆవిష్కరణ సభను రక్తి కట్టించిన విధానం జీవితంలోమరువలేనిది. అందెశ్రీ లాంటి మేధా వులే కధా .తెలంగాణ రాష్ట్ర దిశానిర్దేశం చేసి భవిషత్తుతరాల కోసంబంగారుబాటలు వేసింది. అందెశ్రీ అంటే ఒక ఆవేశం ఒక నిప్పుల కెరటం తెలంగాణ ఉద్యమానికి తన మాటలతో పాట లతో సానపెట్టి యువతలో ఉడుకు రక్తం పరుగులెత్తించిన ఉగ్ర నరసింహం. స్వార్థం లేని పోరాటం రాజీ లేని మాటతీరుమేధావులందరినీ ఏకం చేసి ఒకే రేవు పై నిలబెట్టిన నిప్పుల వాగు ఆయన.ఏహే జ్వరం నన్నేం జేత్తది వయా.మనది ఉక్కు శరీరం అని సరధాగా మాట్లాడే అందెశ్రీ 4రోజుల జ్వరం తో పీడనకు గురై.ఒక్కసారిగా కుప్పకూలిపోయి ప్రాణం వదిలారంటే నాకు నమ్మబుద్ధికాలేదు. కానీఇప్పుడు నమ్మకతప్పదు. అందెశ్రీ గారు ఇక లేరు అన్నది నిజంఎందరో సాహిత్య అభిమాను లను సంపాదించుకున్న ఆయన సాహిత్య ప్రపంచంలో ఒక ధృవతారగా నిలిచిపోతారు. నేడు తెలంగాణ రాష్ట్ర మంతా తప్పనిసరిగా పాడుకునే జయ జయహే తెలంగాణ జనని జయకేతనం రాష్ట్ర గీతం... తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచి పోయేలా చేసిన అందెశ్రీ అమర్ రహే.అందెశ్రీ గారి అకాల మృతికి చింతిస్తూ శ్రద్ధాంజలీ ఘటిస్తున్నాను. ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామ నివాసులు చిన్నప్పటినుండి కష్టజీవి రచయిత ఒక వ్యాపార వ్యక్తి ఎంతోమందికి ఉపాధి చూపిస్తూ వారి గుండెల్లో నిలిచిన నాగెల్ల దేవానంద్ బొంబాయిలో అందెశ్రీకీ నివాళులు అర్పించారు.





## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన అభినందనీయం!

### లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్

**రాయికల్ నవంబర్ 10 (జనంసాక్షి):** నిరుపేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు లయన్స్ క్లబ్ సహకారం అభినందనీయం లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్ బాబు అన్నారు. సోమవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నీటి వినియోగ సౌకర్యార్థం 1000 లీటర్ వాటర్ ట్యాంక్, పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్,డిసి మ్యాకల రమేష్,ఆడెపు రాం ప్రసాద్ ల సహకారంతో మూడు బస్తాల అటుకుల బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్,కాటిపెల్లి రాంరెడ్డి,ఆడెపు రాంప్రసాద్,సుదవేణి మురళి, నిమ్మల వెంకట్ రెడ్డి,ఎలిగేటి అనిల్,కట్ల నర్సయ్య,పారిపెల్లి శ్రీనివాస్, సాంబారు శ్రీనివాస్, మండల విద్యాధికారి రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతాల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన అవిర్నేని సుధాకర్ రావు..



**జమ్మికుంట, నవంబర్ 10 (జనం సాక్షి):** హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన నూతాల శ్రీనివాస్ ను జమ్మికుంట కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిర్నెని సుధాకర్ రావు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ నూతాల శ్రీనివాస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరో హించాలని, అదేవిధంగా పేదల పక్షపాతిగా ఉంటూ పేదలకు న్యాయం చేకూరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,ప్రస్తుత కాల మాన పరిస్థితుల రీత్యా చట్టాలపై విస్తృతమైన అవగాహన సమావేశాలను ఏర్పాటు చేస్తూ పలు కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు.

## ప్రముఖ కవి రచయిత అందెశ్రీ అకాల మరణం కదిలించి వేసింది



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి):** ప్రముఖ సహజ కవి , వాక్కులమ్మ దీవెనలతో నిరక్షరాస్యుడైనప్పటికీ అద్భుతమైన రచనలు చేసిన వాగ్గేయకారుడు , తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించిన అందెశ్రీ మరణం లోకానికి తీరని లోటని అక్షరానికి మరణం లేదని , అందెశ్రీ కి మరణం లేదని తెలంగాణ జాగృతి కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు చిట్టిమల్ల అనంత రాములు అన్నారు.

## ప్రజావాగ్గేయాకారుడు అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు

### జూకంటి జగన్నాథం తెలంగాణ అఖిలభారత రచయితల వేదిక అధ్యక్షులు



**సిరిసిల్ల టౌన్ నవంబర్ 10, (జనంసాక్షి)** ప్రజా వాగ్గేయకారులు, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, కవి డాక్టర్ అందెశ్రీ మృతి తెలంగాణ సాహిత్యానికి తీరని లోటని తెలంగాణ రచయితల వేదిక జాతీయ అధ్యక్షుడు జూకంటి జగన్నాథం అన్నారు. సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో అందెశ్రీ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు ప్రముఖ కవి జూకంటి జగన్నాథం, మాట్లాడుతూ తెలంగాణ జాతీయ గీతాన్ని రాయడంతో పాటు సామాజిక నేపథ్యంలో అనేక రచనలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆడెపు లక్ష్మణ్, గాయకులు పాటల రచయిత వెంగళి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష మరియు జరిమానా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనం సాక్షి)** కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపినటువంటి 24 మందిని సోమవారం రోజున స్థానిక కోర్టు యందు హాజరుపరచగా అందులో ఇద్దరు వ్యక్తులు బాలకృష్ణ మరియు తిరుపతి రెడ్డికి ఒక్కరోజు చొప్పున జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా అదే విధంగా మిగిలిన 22 మందికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించింది.కామారెడ్డి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగా రోడ్డు ప్రమాదాలు జరిగి తమ యొక్క విలువైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల యొక్క ప్రాణాలను పోగొట్టుచున్నారు కావున ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వారికి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అందెశ్రీ తో కామారెడ్డి జిల్లా సాహితీ అనుబంధం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా తెరవే తో అందెశ్రీకి ఎంతో అనుబంధం ఉంది కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత తెరవే నిర్వహించిన మొదటి మహాసభలు కామారెడ్డి లోని కర్షక్ బిఈడి కళాశాలలో జరిగాయి ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా అందెశ్రీ హాజరయ్యారని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు.ఇక్కడి సాహితీ వ్యక్తులతో ఎంతోసేపు గడిపారు సాహితీవేత్తలు అందరితోనూ మంచి సాన్నిహిత్య సంబంధాలు ఉన్నాయన్నారు.రాష్ట్ర తెరవే ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన అందెశ్రీ హాజరయ్యారు అదేవిధంగా బాసరకు ఎప్పుడు వెళ్ళినా కామారెడ్డి దగ్గర ఆగేవారు ముఖ్యంగా సుమిత్రానంద్ ఇంట్లో చిన్న మల్లారెడ్డిలో కాసేపు గడిపి వెళ్లేవారు అందెశ్రీ ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తని, తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తూ సంతాపాన్ని ప్రకటిస్తున్నదిని తెలిపారు.తెరవే కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ ప్రధాన కార్యదర్శి అల్లి మోహన్ రాజ్,డాక్టర్ జి లచ్చయ్య,ఎనిశెట్టి గంగా ప్రసాద్, పీతాంబర్,సూరారం శంకర్,మేకల రామస్వామి,నవీన్ రెడ్డి, రవీందర్, భాను సురేష్,తెరవే జిల్లా మహాసభలు కామారెడ్డి లోని కర్షక్ బి యి డి కళాశాల లో జరిగినప్పుడు ముఖ్య అతిథి గా వచ్చిన అందెశ్రీ హాజరైనట్టు తెలిపారు.



## ఆదర్శంగా నిలిచిన జంట

### 25వ పెళ్లిరోజు సందర్భంగా అంగన్వాడి పిల్లలకు ఆట వస్తువుల బహుకరణ

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 10, (జనంసాక్షి)** సాధారణంగా పెళ్లి రోజు అంటే ఉదయం పూట గుడికి, సాయంకాలం సినిమా కో, షికార్ కో వెళ్లడం, రాత్రిపూట కుటుంబ సభ్యుల తో కేక్ కట్ చేసుకోవడం, ఫ్రెండ్స్ కి పార్టీ ఇవ్వడం చూస్తుంటాం కానీ వీటన్నిటికీ భిన్నంగా, వినూత్నంగా ఆలోచించి ఓ జంట ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే మండలంలోని ఎర్దండి గ్రామానికి చెందిన బట్టు రమేష్- మానస దంపతులు అంగన్వాడి పిల్లలు ఆడుకోవడం కోసం అంగన్వాడి స్కూల్ కి రూ 8 వేల విలువ గల జారుడు బల్ల, గుర్రపు బొమ్మ మొదలైన ఆట వస్తువులు అందించి, పిల్లలతో కలిసి పెళ్లి రోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ దంపతులకు అంగన్వాడి స్టాఫ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ రాజమణి, ఆయాలు మహేశ్వరి, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ధిక్కార కవి డాక్టర్ అందెశ్రీ కి జోహార్ జోహారు బిఎల్పి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి)** బహుజన శ్రామిక వర్గం సృష్టించిన అద్భుతమైన బహుజన శ్రామిక వర్గ రాజ్యాధికార కవి డాక్టర్ అందె శ్రీ అకాల మరణం బహుజన శ్రామిక వర్గ రాజ్యాధికార సాహిత్య లోకానికి తీరని లోటని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సోమవారం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నది.డాక్టర్ అందె శ్రీ అకాల మృతికి బిఎల్ పి తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం వ్యక్తం చేస్తూ,వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నది..జైభీం లాల్ సలాంలతో జోహార్ డాక్టర్ అందె శ్రీ యస్, సిద్దిరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బహుజన లెఫ్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బాణసంచా దుకాణాలకు నోటీసులు జారీ



**ఆర్మూర్,నవంబర్ 10(జనంసాక్షి):** ఆర్మూర్ గోల్ బంగ్లా ప్రాంతంలో అనధికారికంగా నిర్వహిస్తున్న బాణసంచా దుకాణాల కార్యకలాపాలు నిలిపివేయాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు నోటీసులు జారీ చేశారు.ప్రజలు నివసించే ప్రాంతాలలో బాణసంచా దుకాణాలను అనదికారికంగా నిర్వహించడం, అగ్ని ప్రమాదాలతో ప్రజలకు ప్రాణ,ఆస్తి నష్టం ఉంటుందని నోటీసులో పేర్కొన్నారు. బాణసంచా దుకాణాల కార్యకలాపాలు నిలిపివేయాలని లేని యెడల దుకాణాలను సీజ్ చేసి నిల్వ ఉన్న బాణాసంచాను స్వాధీనం చేసుకొని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో తెలిపారు.



# కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యము కల్పించాలి

## ౦కాంట్రాక్ట్ కార్మికులకు ఖాళీగా ఉన్న క్వార్టర్స్ కేటాయించాలి ౦ఏబీకెఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్




**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 10 (జనంసాక్షి) :** సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యంతోపాటు సింగరేణిలో ఖాళీగా వున్న క్వార్టర్స్‌ని కేటాయించాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవనాయక్ యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ద్వితీయ ద్వైవార్షిక మహాసభలు కొత్తగూడెం ఏవి ఫంక్షన్ హాల్‌లో యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఏబికెఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, పులి రాజా రెడ్డి, ఎం. రమాకాంత్, చవ్వ మహేష్, టి.ఎస్. పవన్ కుమార్, అపాని శ్రీనివాస్, వై. సారంగపాణి తదితరులు పాల్గొని మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, ఈ పోరాటం జాతీయ నాయకులు కె. లక్ష్మారెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్నదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ మారినప్పటికీ పాత కార్మికులను కొనసాగించాలనే నిబంధనను యాజమాన్యంతో అమలు చేయించగలిగింది భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) మాత్రమేనని తెలిపారు. అలాగే, కాంట్రాక్ట్ కార్మికులకు ఐఎంఈ–పీఎంఈ కింద 2,500 చెల్లింపు వ్యవస్థను సింగరేణిలో అమలు చేయించినది కూడా బీఎంఎస్ అని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెంపు, బోనస్ అమలు, సెక్యూరిటీ గార్డులకు ఖాకి యూనిఫాం అమలు వంటి అనేక సాధనాలు బీఎంఎస్ కృషితోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం క్రింది ముఖ్య అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, ఈ మహాసభలో వాటిపై పలు కీలక తీర్మానాలు ఆమోదించబడినట్లు తెలిపారు: కోల్ ఇండియా మాదిరిగా హైపవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో తక్షణమే అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు కోల్ ఇండియా విధానంలో వైద్య సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు నివాస క్వార్టర్లు, వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు అందించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రతా హక్కులు, బోనస్, గ్రాచువిటీ, పింఛన్, సెలవులు మొదలైనవాటిని తక్షణమే అమలు చేయాలన్నారు. అలాగే ఈ తీర్మానాల అమలుకై దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పులి రాజా రెడ్డి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా చవ్వ మహేష్ , ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్, ఉపాధ్యక్షురాలిగా నిర్మల, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఇనుపనూరి నాగేశ్వరరావు, కోశాధికారిగా మాధవ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా, సెక్రటరీలుగా పలువురిని నియమించినట్లు తెలిపారు.

# వ్యవసాయ సహకార సంఘాలు ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష - వరి కంటే అధిక లాభం పామ్ ఆయిల్ పంటతో సాధ్యం**

**- 8 నెలల లోపు పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం**

**- ఆయిల్ ఫామ్ పంటపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,నవంబర్ 10(జనంసాక్షి) :** ఆయిల్ పామ్ సాగును వ్యవసాయ సహకార సంఘాలు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్బంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తృత పరిచే దిశగా,రైతులను వ్యవసాయ శాఖ, అధికారులు,సహకార సంఘాల, మండల చైర్మన్ లు ప్రోత్సహించాలని, అధిక సంఖ్యలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాలలో రాబోయే యాసంగి సీజన్ లో ఆయిల్ పామ్ పంట వేయించాలని అన్నారు. యాసంగి సీజన్ లో 2000 ఎకరాలకు తగ్గకుండా ఆయిల్ పామ్ పంట విస్తరణ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం అవుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ,6 నుంచి 8 నెలల లోపు నిర్మాణం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని, నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లు వరకు రాబడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న , మిర్చి, కూరగాయలు, వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని , వరి, పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్ సాగుతో చేకూరే ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.






# రైతులు విద్యుత్తు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి

**- డి ఈ టీ బాలయ్య**

**పెద్దపల్లి,నవంబర్ 10(జనంసాక్షి) :** రైతులు రబీ సీజన్ లో లో వోల్టేజి సమస్యను రైతులు అధిగమించుకునేందుకు విద్యుత్తు మీటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని పెద్దపెల్లి డి ఈ టి బాలయ్య తెలిపారు సోమవారం మండలంలోని మూలశాల గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన నియంత్రికను ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ సోమవారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా మూలసాలను సందర్శించి నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించి మాట్లాడారు ఖరీఫ్ సీజన్లో లో వోల్టేజ్ కారణంగా రైతుల విజ్ఞప్తి మేరకు మూలశాల గ్రామంలో నూతన నియంత్రికను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులకు విద్యుత్తు సమస్యలు ఎదురైనా నేరుగా పనులు చేయరాదని దీని ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు రైతులకు విద్యుత్ సమస్యలు ఎదురైతే 1912 కు సమాచారం అందించి పరిష్కార మార్గం పొందాలని తెలిపారు ఆయన వెంట డి ఈ దాసరి తిరుపతి ఏ ఏ ఈ కనకం సంపత్ మాజీ సర్పంచ్ ఎలగందుల శంకరయ్య రైతులు సంపత్ రాజ్ కుమార్ రజనీకాంత్ సంపత్ మహేందర్ హెల్పర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.




# దేవుని పల్లి లక్ష్మీనరసింహస్వామి జాతరలో గాయత్రి ఎన్.ఎస్. ఎస్ విద్యార్థుల సేవలు

**పెద్దపల్లి,నవంబర్ 10(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ & పి.జి.కళాశాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సోమవారం జరిగిన దేవుని పల్లి లక్ష్మి నరసింహ స్వామి జాతరలో సేవలు అందించారు. పోలీసు శాఖ వారికి సహాయకరంగా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు. నరసింహ స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు, పెద్దపల్లి సిఐ కే ప్రవీణ్ కుమార్, బసంత్ నగర్ ఎస్.ఐ. శ్రీధర్ మరియు కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్ జె.రవిందర్ ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ.సమద్, అధ్యాపకబృందం రాజు మరియు ఆమని విద్యార్థుల సేవలు అభినందించారు.

# దేవునిపల్లి లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి పావని



**పెద్దపల్లి,నవంబర్ 10(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం,దేవునిపల్లి గ్రామంలో సుప్రసిద్ధమైన శ్రీ. లక్ష్మి నరసింహ స్వామీ వారి రథోత్సవం మరియు జాతర మహోత్సవంలో పాల్గొని కోరిన కోర్కెలు తీర్చే లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు సతీమణి పావని మరియు కుమార్తె వైష్ణవి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి

**దాన్యం కొనుగోలు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,నవంబర్ 10 (జనంసాక్షి) :** నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం 2025 పంట కొనుగోలు సజావుగా జరిగేందుకు రైతులు తమ ధాన్యాన్ని 17 తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టుకుని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని అన్నారు.కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన నాణ్యమైన ధాన్యానికి వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా రైతులకు డబ్బులు జమ చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భోగ సతీష్ ను అందరు స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఇదే పనితీరుతో రాష్ట్ర దేశ పురోభివృద్ధికి పాటుపడాలి
- ప్రాజెక్ట్ అధికారులు జింగిటి రాజశేఖర్
- టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి

యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి): సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 కార్యాలయం లో సీనియర్ సహాయకులు భోగ సతీష్ ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాలలో కరీంనగర్‌లోని చేనేత, జౌళి శాఖలో సహాయ అభివృద్ధి అధికారిగా నియామకమై సింగరేణి ఉద్యోగాన్ని వదిలి వెళుతున్న సందర్భంగా తోటి క్లరికల్ సిబ్బంది ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఓసీపీ-1 ప్రాజెక్టు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పూలమాల, టవల్, చేనేత కండువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు, జ్ఞాపికలు, స్వీటు అందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు జింగిటి రాజశేఖర్, కాలరీ మేనేజర్ రావుల పాపయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కార్యాలయంలో భోగ సతీష్ నిగర్వి, కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని, సిన్సియారిటీని కొనియాడుతూ సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి న్యాయం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగానికి పట్టుదలతో ప్రయత్నించి గ్రూప్-2 అధికారిగా ఎన్నికైన తీరును అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. వారింకా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్ర దేశ పురోభివృద్ధికి పాటుపడాలని అభినందించారు. ఈ సందర్భంగా భోగ సతీష్ మాట్లాడుతూ తాను సింగరేణికి వచ్చేటప్పటికి ఇక్కడి వాతావరణాన్ని ఊహించలేదని, ఆత్మీయంగా ఆహ్వానించి తనకు సహకరించిన సింగరేణి సంస్థ, అధికారులు, తోటి ఉద్యోగులను ఎప్పటికీ మరువనని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హరికిషన్ రావు, మూర్తి, అఖిల్ అలీ, ప్రశాంత్, రామకృష్ణ, రాజు, పోతరాజు రవి, ఫణీంద్ర, నబి, కిరణ్, శంకర్, సమత, దామోదర్ రావు, కొలిపాక సారయ్య, నవ్య, రణధీర్ రెడ్డి, రాజశేఖర్, రోహిణి లతోపాటు క్లరికల్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.





# 12న గోదావరి హారతి..

- ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ..

గోదావరిఖని, జనంసాక్షి : గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన (బుధవారం) సాయంత్రం గోదావరిఖని సమ్మక్క-సారలమ్మ జాతర స్థలంలో మహా హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి,బిజెపి నాయకులు క్యాతం వెంకటరమణ అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటరమణ మాట్లాడారు. సకల చరచరా సృష్టికి జీవనాధారమైన జలాన్ని పూజించుకోవడం ప్రతి పౌరుడు బాధ్యతగా కర్తవ్యం గా భావించాలని సూచించారు.2012వ సంవత్సరం నుండి కార్తీక మాసంలో తెలంగాణలో గోదావరి నదిమా తల్లికి హారతి కార్యక్రమాన్ని చేపట్టామని,14 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గోదావరి తీరప్రాంతాలలోని దేవాలయాలు ఉన్న అన్ని స్థలాలలో అధికారికంగా ప్రభుత్వ హారతి కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు.బుధవారం కుంభహారతి, నక్షత్ర హారతి, ఏక హారతి, ధూపహారతి, కర్పూర హారతి ఇవ్వనున్నామని కావున కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందగలరని కోరారు. పవర్ హౌస్ కాలనీ శివాలయ ప్రధాన అర్చకులు ఉజ్జల వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ కలాడిలో జననం,కాశీలో మరణం,కురుక్షేత్రంలో ఖననం అయితే ఎంతపుణ్యం లభిస్తుందో దీపం వదలడం వలన అంతటి పుణ్యం ప్రాప్తిస్తుందని, మహిళలు సౌభాగ్యవంతులుగా నూరేళ్ళ జీవిస్తారని ఈ ప్రాంతం వైభవోపేతంగా వెలుగొందుతుందని,గోదావరిఖని ప్రజలు బుధవారం నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. విలేకరుల సమావేశంలో తాటిపెల్లి వెంకన్న, పల్లెర్ల చంద్రమౌళి, గుండా మంజుల, అంశాల వీరేశం, గుండా రమేష్, మంగళసింగ్, తనుకు మంజుల, గండె శ్రీభవాని,ఆవునూరి శైలజ, తదితరులు పాల్గొన్నారు.



## వెలసిన దుర్గాదేవి విగ్రహం..

- ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం ఎన్టీపీసీ ఏరియా సోలార్ ప్లాంట్ పక్కనే ఉన్న ఏరియాలో అష్టభుజాలతో సింహ వాహిని దుర్గాదేవి విగ్రహం బయటపడింది.సోమవారం సాయంత్రం ఐదు గంటలకు తెలిసిన వివరాల ప్రకారం సోలార్ ప్లాంట్ పక్కన స్థలంలో దుర్గ అమ్మవారి విగ్రహం బయటపడింది. స్థానికులు గుర్తించి హిందూ వాహిని శ్రేణులకు తెలపడంతో హిందూ వాహిని శ్రేణులు అర్చకులు సతీష్ శాస్త్రి ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారి విగ్రహాన్ని పాలతో సంప్రోక్షణ చేసి,పసుపు కుంకుమలను సమర్పించి ప్రత్యేక హారతులను ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అష్టభుజాలతో సింహ వాహినిపై దుర్గదేవి అమ్మవారు వెలసిన తీరుచాలా సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని శ్రేణులు కాంతాల సంతోష్ రెడ్డి,గోలివాడ శ్రీకాంత్, మిట్టపల్లి సతీష్‌కుమార్, రవీందర్, సదానందం, బాబు, సాయి, మిన్ను, సంపత్, శివ, విక్కి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ తిప్పరాజు రమేష్



సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సోమవారం మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించి మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ అన్ని వార్డులలో డ్రైనేజీలతోపాటు రోడ్ల వెంట ఉన్న ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేస్తూ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడానికి సహకరించాలని కోరారు. పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని కమిషనర్ తెలిపారు. వార్డ్ ప్రజలు ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారం చేస్తానని సూచించారు.

## రామగుండం అభివృద్ధిని చూసి

# ఓర్వలేకే ప్రతిపక్షాల విమర్శలు

### యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్

యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 10 (జనంసాక్షి) : రామగుండం అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలైన బీజేపీ నేతలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ అన్నారు. సోమవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంలో మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన అధికారులు సుప్రీంకోర్టు నిబంధనల మేరకు రోడ్డు వైడెంగ్‌లో ఇరువైపులా ఉన్న ధూప దీప నైవేద్యం లేని మాల మూత్ర విసర్జన చేస్తూ అపవిత్రం చేసిన దారి మైసమ్మలను తొలగించిన మున్సిపల్ శాఖ అధికారులు తొలగించడం జరిగిందన్నారు. ఇట్టి విషయాన్ని ప్రతిపక్ష పార్టీలు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కౌశిక హరి, ఎమ్మెల్యేను ఆపాదించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో 50 కోట్లతో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే గోదావరిఖని చౌరస్తాలో ఉన్న పోచమ్మ దేవాలయానికి 40 లక్షలు కోదండ రామాలయం గాలిగోపురానికి 50 లక్షలు, జనగామ త్రిలింగ రాజరాజేశ్వర స్వామికి మూడు కోట్లు, రాముని గుట్టపై 200 అడుగుల హనుమాన్ విగ్రహానికి 6 కోట్లు, కాలనీలో ఉన్న కాశీ విశ్వనాథ టెంపుల్‌కి 10 లక్షలు , సమ్మక్క సారలమ్మ గోదావరి ఒడ్డున పునర్నిర్మాణానికి 06 కోట్ల రూపాయలు, బుగ్గ రామలింగేశ్వర స్వామికి 02 కోట్లు, ఈ విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గుళ్ళకి నిధులు తీసుకొచ్చిన దేశాలు మన శాసనసభ్యులు రాజ్ ఠాగూర్‌యని అన్నారు. నియోజకవర్గంలో ఈ 22 నెలల కాలంలో 800 కోట్లతో విద్య వైద్యం, ఉద్యోగ ఉపాధి కల్పన, మౌలిక వస్తువుల కల్పన కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ప్రణాళికలు రచిస్తూ నిధులు సమీకరిస్తూ ముందుకు పోతున్న తరుణంలో రామగుండంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి నాయకులు సత్యదూరమైన మాటలు సిగ్గుగా మాట్లాడడాన్ని యువజన కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, రేషవేని కేశవులు మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, అనుము రాములు, మెరుగు రాజేశం, మోతుకు అవినాష్, సారయ్య, నాయక్ పరకాల ప్రశాంత్‌గౌడ్, బాధ ధశరథ్, కర్రీ నవీన్ కుమార్, బాధ రవితేజ , కొందురుపాక నిఖిల్, ఈశ్వర్ నాయక్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.




# పెద్దమ్మ తల్లి దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- చిన్న బొంకూర్ లో,పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న పడాల అజయ్ గౌడ్

సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) : పెద్దమ్మతల్లి దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో కలకలలాడాలని మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్నబొంకూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన పడాల అజయ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మాట్లాడుతూ గ్రామ ప్రజల సామాజిక ఐక్యత, ఆధ్యాత్మిక కోసం దేవాలయాలు ముఖ్య కేంద్రంగా ఉంటాయన్నారు. దేవాలయాల నిర్మాణంతో గ్రామ అభివృద్ధి తో పాటు, భక్తి భావం పెరిగిపోతుందని, తద్వారా ప్రజల ఐక్యతకు దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, ముదిరాజ్ సంఘం కుల బాంధవులు, ఆలయ కమిటీ సభ్యులు, పడాల అజయ్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సంజీవరెడ్డి, మోహన్ రెడ్డి, రాజు, కాంగ్రెస్ నేతలు శ్యాంసుందర్ రెడ్డి, అర్కకొండ సాగర్, దాసరి సతీష్, మూల సత్యం, మల్యాల కరుణాకర్ తో పాటు ముదిరాజ్ కుల బాంధవులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# స్వంత ఇంటి పథకం అమలు కోసం విధివిధానాలు రూపొందించి పరిష్కరిస్తారు..

**- పాతవిధానంలో 150 మస్టర్ల సర్క్యులర్‌ను కొనసాగిస్తారు.. - స్ట్రక్చర్ కమిటీ ఒప్పంద వివరాలను వెల్లడించిన నాయకులు..**



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణిలో కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు కోసం ఏర్పాటు చేసిన అధికారిక కమిటీలో యూనియన్ సభ్యులను తీసుకుని విధివిధానాలను ఖరారు చేసి సమస్య పరిష్కారం చేస్తామని యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన సి అండ్ ఎండి స్థాయి 39వ పీరియాడికల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో గుర్తింపు సంఘంతో జరిగిన చర్చల వివరాలను వారు వెల్లడించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా గత కొద్ది రోజుల క్రితం యాజమాన్యం జారీ చేసిన 150 మస్టర్ల ఆబ్సెటిజం సర్క్యులర్ పై ఎలాంటి ఒత్తిడి కార్మికులపై లేకుండా పాత విధానాన్నే కొనసాగించడానికి యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు.అదేవిధంగా హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయి నందున త్వరలోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభిస్తారని,అలాగే గోదావరిఖనిలో క్యాతలాబ్(గుండె జబ్బుల) హాస్పిటల్ కూడా వచ్చేనెలలోపు ప్రారంభిస్తామని యాజమాన్యం తెలిపిందని వారు పేర్కొన్నారు. సింగరేణిలో బదిలీ వర్కర్లుగా అపాయింట్మెంట్ అవుతున్న ఉద్యోగులందరికీ ఇకనుంచి జనరల్ అసిస్టెంట్ ట్రేనిగా నియమించ బడతారని వారన్నారు. పెర్క్స్ (అలవెన్స్ లపై) పై పడే ఇన్కమ్ టాక్స్‌ను యాజమాన్యమే భరించాలనే విషయాన్ని ప్రభుత్వ అనుమతి తీసుకుని పరిష్కరించుటకు ఒప్పుకున్నారని వారు తెలిపారు.మెడికల్ బోర్డును యధాతధంగా కొనసాగించుటకు నిర్ణయం తీసుకున్నారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో జేఎంఒ 62, ఫోర్ మెన్ (మెకానికల్) 12, ఫోర్ మెన్ (ఎలక్ట్రికల్) 41, సూపర్వైజర్ (సివిల్) 1, ఆఫీస్ సూపరిండెంట్ 4, స్టాఫ్ నర్స్ 86, జూనియర్ అకౌంటెంట్ 1లకు ఏ-వన్ గ్రేడ్ వారికే కాకుండా ఏగ్రేడ్‌లో ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగినపై వారందరికీ రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ఈ-వన్ గ్రేడ్ ఇచ్చుటకు ఒప్పుకున్నారని వారు తెలిపారు.
సింగరేణి లో వివిధ డెసిగ్నేషన్స్ మార్పు విషయమై మార్చి లోపల కోల్ ఇండియా కమిటీ రిపోర్ట్ ప్రకారముగా మార్చుటకు నిర్ణయం జరిగిందని వారు తెలిపారు.అదేవిధంగా సింగరేణి లో మారుపేర్ల విషయమై ఒక్కొక్క కేసును విడివిడిగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో పర్సనల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు తొమ్మిది మందికి రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ఈ-వన్ గ్రేడ్ ఇచ్చుటకు అంగీకరించారని వారు తెలిపారు.అన్ని గనులలో కార్మికులకు కప్బోర్డ్ లు మరియు లాకర్స్ ఏర్పాటు చేయుటకు త్వరలోనే సర్క్యులర్ జారీ చేస్తారని వారు తెలిపారు.సింగరేణిలో వెయ్యి రూపాయలలోపు పెన్షన్ పొందుతున్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ ఐన 2016 రూపాయలను ఇప్పించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు.చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,డైరెక్టర్-పా గౌతమ్ పొట్రు, ఇతర డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, తిరుమల్ రావు, సంబంధిత జనరల్ మేనేజర్లు, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే.సారయ్య,కే.వీరభద్రయ్య, వైవి.రావు,ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శులు అక్బర్‌అలీ, వంగ వెంకట్ పాల్గొన్నారు.



## ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) :**
మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతును రారాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ రైతు పక్షపాతిగా రైతుబంధుగా నిలుస్తున్నారని కొనియాడారు. రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో గింజ కటింగ్ లేకుండా విక్రయాలు జరపాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ,కార్యక్రమంలో ఐకెపిఏపిఎం కనకయ్య తో పాటు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రామన్న, మాజీ ఎంపీటీసీ మండల రమేష్, దేవేందర్రావు, కొండలరావు, మాధవరావు, సది తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం**

**- కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు**

**సుల్తానాబాద్,నవంబర్ 10 (జనంసాక్షి) :**



రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వమని మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. సోమవారం చిన్నకల్వల ప్రాథమిక పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని దేవునిపల్లి కొ దురుపాక, నారాయణపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో నారాయణపూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నకల్వల సింగిల్విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలలో గింజ కటింగ్ లేకుండా రైతులకు న్యాయం చేస్తున్నామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.గత ప్రభుత్వం రైతులను వివిధ రకాల దోపిడి చేసేదని కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిపి మద్దతు ధర చెల్లిస్తున్నామన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవర నేని మోహన్ రావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు మునుగోలు కేంద్రాలలో విక్రయించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, కోదురుపాక మాజీ సర్పంచ్ దేవరననేని సాగర్ రావు, రాజా గౌడ్, నారాయణపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు మండల రమేష్, కొండల్ రావు, మాధవరావు,దేవేందర్ రావు, సదితో పాటు చిన్నకల్వల సహకార సంఘం సీఈవో వల్ల కొండ రమేష్, ఐకెపి ఎపిఎం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగి పెంచాల తిరుపతి ఉద్యోగం తొలగించాలి..

**❑ కుందనపల్లి గ్రామస్తులను భయబ్రాంతులకు గురిచేస్తున్నాడు.. ❑ రౌడీలతో బెదిరించి..అక్రమ కేసులు పెట్టిస్తున్నాడు..**

**❑ కుందనపల్లి గ్రామస్థులు జీఎం ఆఫీస్ ముందు ధర్నా..నిరసన.. ❑ సింగరేణి జీఎంకు వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నగరపాలక సంస్థ పరిధి కుందనపల్లి గ్రామస్తులు సోమవారం జీఎం కార్యాలయం ముందు ధర్నా..నిరసన తెలిపారు.అనంతరం సింగరేణి ఆర్జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్‌కు వినతీపత్రం ఇచ్చారు. కుందనపల్లి గ్రామం అంతర్గాం మండలం ఎన్టీపీసీ ప్రభావిత గ్రామ ప్రజలు గత పది సంవత్సరాల నుంచి యాష్‌ఫాండ్ (బూడిద చెరువు)తో అనేక ఇబ్బందలు పడుతున్నామన్నారు. సింగరేణి జీడీకే.2వ ఇంక్లయిన్‌లో మైనింగ్ సర్ధార్‌గా ఉద్యోగం చేస్తున్న పెంచాల తిరుపతి బినామీల ద్వారా టెండర్‌లో పాల్గొన్నాడు.అప్పుడు ఉన్న అధికార పార్టీతో చేతులు కలిపి బూడిద తరలింపులో కుందనపల్లి గ్రామ ప్రజలపై రౌడీలతో బెదిరించి అక్రమ కేసులు పెట్టించాడు.ఉద్యోగం చేయకుండా అధికారులను బెదిరించి..బూడిదచెరువు కట్టవద్దనే ఉంటూ వందల కోట్ల రూపాయలు సంపాధించారని గ్రామస్తులు తెలిపారు.అక్రమ బూడిద తరలిస్తూ డబ్బులు సంపాధించి, బినామీలను ఏర్పాటు చేసుకుని కోట్ల రూపాయల ఆస్తులు సంపాధిస్తున్నాడని గ్రామస్తులు వాపోయారు.ఈ సంవత్సరం కూడా తన బినామీల ద్వారా టెండర్లు వేయించి మళ్లీ బూడిద అక్రమ తరలింపునకు సిద్ధమై కుందనపల్లి గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి..గ్రామంలోని కొంతమంది టిఆర్ఎస్ కార్యకర్తలతో చేతులు కలిపి గ్రామ ప్రజలకు కొంతమందికి డబ్బులు ఇచ్చాడని,సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు.గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాడని,గతంలో పెంచాల తిరుపతిపై గోదావరిఖని వన్‌టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో కొట్లాట కేసులు, వన్‌టౌన్‌లో రౌడీషీటర్ కూడా ఉన్నదని గ్రామస్తులు తెలిపారు.ఇతని చర్యలు ప్రజాశాంతికి భంగం కలిగే విధంగా ఉన్నాయన్నారు.కోట్ల రూపాయల ఆస్తులు ఒక సింగరేణి ఉద్యోగి సంపాధించి దళితులు, నిమ్నవర్గాలను భయభ్రాంతులకు గురిచేస్తున్న తిరుపతిని విధుల నుండి తొలగించాలని జీఎంకు ఇచ్చిన వినతీపత్రంలో కోరారు.చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగెన శేఖర్,జక్కుల నారాయణ, మేకల స్వామి, బుర్ర వెంకటస్వామి, పెంతల శ్రీనివాస్, సుంకరి రవి, నాగరాజు, కుమార్, మౌనిక,రాజమ్మ, రమ, సుజాత, పోచమ్మ, అధిక సంఖ్యలో కుందనపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.





జనంసాక్షి

# సుల్తానాబాద్ లో కోతులకు రామ్ రామ్

**- కమిషనర్ ప్రత్యేక చొరవతో కోతులను, తరలిస్తున్న వైనం**

**- సుల్తానాబాద్ ప్రజల కష్టాలు తీరినట్టే..!**

**- కమిషనర్ కు అభినందనలు**



సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) : సుల్తానాబాద్ లో కోతుల బెడద నుండి ప్రజల కష్టాలు తీరినట్టే! ఎట్టకేలకు నిత్యం ప్రజలపై దాడి చేస్తూ ప్రాణ నష్టం చేయడమే కాకుండా, ఇంట్లోకి దూరీ,వస్తువులన్నీ చిందరం వందరం చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన కో తులను ఎట్టకేలకు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో వివిధ వార్డులలో ఉన్నటువంటి కోతులను క్షేత్రస్థాయిలో పట్టి తరలిస్తున్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలకు కో తుల,దాడుల నుండి విముక్తి లభించిందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోజుకో వార్డులో కోతుల దాడులు ప్రజలపై జరగడం మీడియా, పత్రికలు కథనాలు రాయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమిషనర్ తిప్పరాజు రమేష్ కోతులను పట్టి తరలిస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో కోతులను పట్టి తరలించగా మిగతా అన్ని వార్డులలో ఉన్నటువంటి కోతులన్నింటిని పట్టి తరలించాలని పలువురు ప్రజలు కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా కోతులతోపాటు కుక్కల ఏరివేత కార్యక్రమాన్ని కూడా క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను పట్టే కార్యక్రమాన్ని దగ్గరుండి ఆదేశాలు జారీ చేస్తున్న కమిషనర్ తిప్పరాజు రమేష్ కు పలువురు అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఆదర్శంగా నిలిచిన జంట

**25వ పెళ్లిరోజు సందర్భంగా అంగన్వాడి పిల్లలకు ఆట వస్తువుల బహుకరణ**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 10, (జనంసాక్షి)**

సాధారణంగా పెళ్లి రోజు అంటే ఉదయం పూట గుడికి, సాయంకాలం సినిమా కో, షికార్ కో వెళ్లడం, రాత్రిపూట కుటుంబ సభ్యుల తో కేక్ కట్ చేసుకోవడం, ఫ్రెండ్స్ కి పార్టీ ఇవ్వడం చూస్తుంటాం కానీ వీటన్నిటికీ భిన్నంగా, వినూత్నంగా ఆలోచించి ఓ జంట ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే మండలంలోని ఎర్దండి గ్రామానికి చెందిన బట్టు రమేష్- మానస దంపతులు అంగన్వాడి పిల్లలు ఆడుకోవడం కోసం అంగన్వాడి స్కూల్ కి రూ 8 వేల విలువ గల జారుడు బల్ల, గుర్రపు బొమ్మ మొదలైన ఆట వస్తువులు అందించి, పిల్లలతో కలిసి పెళ్లి రోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ దంపతులకు అంగన్వాడి స్టాప్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ రాజమణి, ఆయాలు మహేశ్వరి, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ధిక్కార కవి డాక్టర్ అందెశ్రీ కి జోహార్ జోహార్లు బిఎల్‌పి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి)**

బహుజన శ్రామిక వర్గం సృష్టించిన అద్భుతమైన బహుజన శ్రామిక వర్గ రాజ్యాధికార కవి డాక్టర్ అందె శ్రీ అకాల మరణం బహుజన శ్రామిక వర్గ రాజ్యాధికార సాహిత్య లోకానికి తీరని లోటని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సోమవారం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నది.డాక్టర్ అందె శ్రీ అకాల మృతికి బిఎల్ పి తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం వ్యక్తం చేస్తూ,వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నిది..జైభీం లాల్ సలాంలతో జోహార్ డాక్టర్ అందె శ్రీ యస్, సిద్ధిరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బహుజన లెఫ్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బాణసంచా దుకాణాలకు నోటీసులు జారీ

**ఆర్మూర్,నవంబర్ 10(జనంసాక్షి):**

ఆర్మూర్ గోల్ బంగ్లా ప్రాంతంలో అనధికారికంగా నిర్వహిస్తున్న బాణసంచా దుకాణాల కార్యకలాపాలు నిలిపివేయాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు నోటీసులు జారీ చేశారు.ప్రజలు నివసించే ప్రాంతాలలో బాణసంచా దుకాణాలను అనదికారికం గా నిర్వహించడం, అగ్ని ప్రమాదాలతో ప్రజలకు ప్రాణ,ఆస్తి నష్టం ఉంటుందని నోటీసులో పేర్కొన్నారు. బాణసంచా దుకాణాల కార్యకలాపాలు నిలిపివేయాలని లేని యెడల దుకాణా లను సీజ్ చేసి నిల్వ ఉన్న బాణాసంచాను స్వాధీనం చేసుకొని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో తెలిపారు.




## అట్టహాసంగా ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ పోటీలు

**సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే క్రీడా పోటీల్లో భాగంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి,జగిత్యాల,సిరిసిల్ల జిల్లాల వాలీబాల్ పోటీలు సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఎస్ జి ఎఫ్ అండర్ 14, బాల బాలికల వాలీబాల్ పోటీలు ఘనంగా జరిగాయి.ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావు,పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్, పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్, ఆసంపల్లి లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంధించుకోవాలన్నా లక్ష్యంతోనే ప్రభుత్వం ఎస్ జి ఎఫ్ పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తుందని, ప్రభుత్వం ఉద్యోగాలలో 2 పర్సెంట్ కోటా ఇస్తుందని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, దేహ దారుఢ్యానికి దోహదపడుతాయని అన్నారు. ఇటీవల ప్రపంచస్థాయి అర్చరి పోటీలలో పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు మండలానికి చెందిన చికిత గోల్డ్ మెడల్ సాధించడం మనకు గర్వకారణం అని, ఇటీవల జరిగిన ప్రపంచ మహిళల క్రికెట్ పోటీలలో వరల్డ్ కప్ సాధించారని,వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా మీకు ఇష్టమైన క్రీడను ఎంచుకొని రాణించాలని అన్నారు. అనంతరం గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత, కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గిన్నె లక్ష్మణ్,పెద్దపల్లి జిల్లా పేట కార్యదర్శి దాసరి రమేష్, కరీంనగర్ జిల్లా పేట అధ్యక్షులు బాబు శ్రీనివాస్, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్, కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి ప్రణయ్, వివిధ మండలాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఆసియా, సౌజన్య, రూప,ఖాజాబీ,స్రవంతి, జమున,వెంకటేష్,కుమార్, సోమశేఖర్, సత్యం,శ్రీనివాస్, కొమురయ్య,శ్రీకాంత్,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి..

**ముత్తారం నవంబర్ 10(జనంసాక్షి)**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాసార్ల గడ్డ వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై చంద్రమౌళి, కానిస్టేబుల్ అశోక్ సిబ్బంది గోపాల్, వెంకటేశ్వర్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

**- బార్ కౌన్సిల్ అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్**

**సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) :**

న్యాయవాదుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ సలహామండలి సభ్యుడు పోలు వెంకట రాజకుమార్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన రాజ్ కుమార్ రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో గెలిపించాలని న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల స్టాండింగ్ నిబంధన లేకుండా, వయస్సుతో సంబంధం లేకుండా అందరికీ న్యాయవాదుల సంక్షేమ నిధి ద్వారా న్యాయవాదుల డెత్ బెనిఫిట్ ను రూ.లు 15 లక్షలు చెల్లించెందుకు, న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు, 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైకోర్టు ఆవరణలో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆలూరి శ్రీనివాసరావు, జి. మోహన్ రెడ్డి, మడూరి ఆంజనేయులు, నల్లవెల్లి రాజయ్య, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, పడాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, రవికిరణ్, గుడ్ల వెంకటేష్, బొబ్బిలి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం లోని ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి)**

ప్రతీ నెల తనిఖీలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ సమీపం లో ఈవియం గోదాం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేసి సిసి కెమెరాలను పరిశీలించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ విలేఖరి జిల్లా స్థాయి అధికారికి సన్మానం

**ఆర్మూర్, నవంబర్ 10 (జనంసాక్షి):**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు ఖాందేష్ సుదర్శన్ సుదర్శన్ ప్రధాన కార్యదర్శి అల్జాపూర్ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రస్థాయి ఉత్తమ విలేకరి సాత్ పుతె శ్రీనివాస్, ప్రాంతీయ సైనిక సంక్షేమ జిల్లా అధికారి దొండి రవీందర్ కు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ కు చెందిన శ్రీనివాస్ రెండుసార్లు రాష్ట్రస్థాయి ఉత్తమ విలేకరిగా ఎంపికైనందుకు అభినందించారు. సైనిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిగా నియామకమైన రవీందర్ జిల్లా స్థాయి అధికారిగా బాధ్యతలు స్వీకరించినందున హర్షం వ్యక్తం చేశారు. క్షత్రియ సమాజ్ కు చెందిన ఇద్దరు తమ తమ వృత్తిలో సమర్ధవంతంగా పనిచేసే పేరు సంపాదించారన్నారు. రాబోయే రోజులలో మరింత పేరు ప్రత్యర్థులు సంపాదించాలని ఆకాంక్షించారు. క్షేత్ర సమాజ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాత్ పుతె శ్రీనివాస్, సభ్యులు కాందేశ్ గంగామోహన్, బొబిడే గంగామోహన్, గుజరాతి రాందాస్, గటడి రమేష్, గుజరాతి ప్రకాష్, బారడ్ శశి నారాయణ, కాందేశ్ సురేష్, గుజరాతి రూపేష్, బచ్చే వాల్ వేణు, డమాంకర్ జగన్ మోహన్, గటడి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.